# 416

"ప్రభువును స్తుతించుడి" ప్రకటన 19:1

పల్లవి:అందరము ప్రభు నిన్ను కొనియాడెదము
మహాత్మ్ముండవు పరిశుద్ధుడవు
బలియైతివి లోకమును రక్షించుటకు

1. అపారము నీ బుద్ధిజ్ఞాన మెంతయో
సామర్థ్యుడవైన నీదు శక్తి గొప్పది
సర్వలోకము నీదు వశమందున్నది॥అందరము॥

2. గొప్ప కార్యములు చేయు సర్వశక్తుడా
అద్భుతములు చేయు దేవ నీవె ఘనుడవు
శత్రువులను అణచునట్టి విజయశాలివి॥అందరము॥

3. బండవైన ప్రభు మమ్ము స్థిరపరచితివి
నీదు మార్గములు యెంతో అగమ్యంబులు
కుతంత్రము లేదు నీలో నీతిమంతుడవు॥అందరము॥

4. కృపాళుండవైన యేసు దయగల దేవా
దయాకనికరములు గల దీర్ఘశాంతుడవు
వేల వేల తరములలో కృపను జూపెదవు॥అందరము॥

5. క్షమించెదవు మానవుల పాపములెల్ల
విరోధులకే ప్రేమ జూపు దయామయుడవు
పాపములను ద్వేషించెడు న్యాయవంతుడా॥అందరము॥